పత్రికాప్రకటన కాకినాడ ఆగష్టు 31, 2021.

సంక్షేమ పథకాల అమల్లో మండల స్థాయి అధికారులు సమన్వయంతో లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా పని చేయాలని జాయింట్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

మంగళవారం రెవెన్యూ, అభివృద్ధి, సంక్షేమ, హౌసింగ్ జాయింట్ కలెక్టర్లు ఆయా అంశాలపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి డివిజనల్, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జేసి లక్ష్మీశ మాట్లాడుతూ తాహసిల్థార్లు ప్రభుత్వం చేపట్టిన ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ పనుల్లో భాగంగా శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వేను నిర్థేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. సెప్టెంబరు 1వ తేదీన ప్రారంభం కానున్న ఇంటింటికి రేషన్ షెడ్యూల్ కార్యక్రమాన్నిప్రకారం వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు ముందస్తు సమాచారం అందించి రేషన్ పంపిణీ సజావుగా చేపట్టాలని తాహసిల్థార్లకు తగు సూచనలు చేశారు. ఈ క్రాఫ్ బుకింగ్ వచ్చే వారం నూటికి నూరు శాతం పూర్తిచేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో పలు ప్రాంతాల్లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు నమోదవుతున్నాయని మున్సిపల్, పంచాయితీ రాజ్ అధికారులు శానిటేషన్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని జేసి కీర్తిచేకూరి పేర్కొన్నారు. ఉపాధి హమీ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పనుల వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 14వందల వాలంటీర్ల నియామకాలను పూర్తిచేయాలని ఇందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కరోనా వ్యాక్సినేషన్ పక్రియ వేగవంతం చేసే దిశగా 18 నుండి 45 సంవత్సరాలు, ఆపైబడిన వారిలో వ్యాక్సినేషన్ వేయించుకోనివారిని గుర్తించి వారి వివరాలను ముందస్తుగా సిద్దం చేసుకోవాలని మండల స్థాయి అధికారులకు జేసి సూచించారు.

జిల్లాలో 15లక్షల మంది అసంఘటిత కార్మికులు వున్నారని వీరందరిని గుర్తించి యూనివర్శల్ అకౌంట్ నెంబర్ (యు.ఎ.ఎన్ ) కార్డులు జారీ చేసే విధంగా ఎమ్.పి.డి.ఓలు కార్యాచరణ రూపొందించుకోవాలని జేసి జి.రాజకుమారి తెలిపారు. అదే విధంగా జిల్లాలో 12వందల మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డుల జారీ పక్రియను చేపట్టాలని జేసి రాజకుమారి ఆదేశించారు.

వివిధ మండలాల్లో నవరత్నాలు - పేదలందరికి ఇల్లు నిర్మాణపు పనులు ఆశా జనకంగా జరగడం లేదని మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతం చేయాలని జేసి (హెచ్) ఏ.భార్గవతేజ తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జెడ్.పి సిఇఓ ఎన్.వి వి.సత్యనారాయణ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ జారీ)